క్లుప్తంగా

నేటి నుంచి 'కంటి వెలుగు'

పరకాల : నేటి (మంగళవారం) నుంచి పట్టణంలోని 2వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్థానిక మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్డు పరిధిలోని ప్రైమరీ స్కూల్ వద్ద 17 వరకు కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని కొనసాగిస్తామని, మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ ప్రారంభిస్తారని వివరించారు. ప్రజలు పరీక్ష కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నేడు హుండీ లెక్కింపు

పరకాల : నేడు (మంగళవారం) పట్టణంలోని కుంకుమేశ్వర స్వామి ఆలయ హుండీని లెక్కించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది కంటే ఈసారి మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనే ఆసక్తి కలిగిన భక్తులు ఆలయ కార్యాలయంలో పేర్లు ఉదయం 10 గంటల్లోపు అందజేయాలని కోరారు.

పరామర్శ

ఆత్మకూరు : మండల కేంద్రానికి చెందిన బరుపట్ల ఈశ్వరమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ సోమవారం పరామర్శించారు. ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ రేవూరి జయపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బరుపట్ల కిరీటి, నాగెల్లి ఆంద్రయ్య, నాగెల్లి కిరణ్, జన్నారం కరుణాకర్, మంద చంద్రమోహన్, బరుపట్ల శ్రీశైలం, రాజు, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

చేయూత



పరకాల : మండలంలోని సీతారాంపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన చింత సురేష్‌కు పట్టణంలోని 21వ వార్డు కౌన్సిలర్ ఆర్పీ.జయంత్‌లాల్ చేయూత అందించారు. సురేష్ గాయాల నుంచి కోలుకుని ఆస్పత్రి నుంచి ఇంటికి చేరుకోగా జయంత్‌లాల్ సోమవారం కలిసి పరామర్శించారు. అనంతరం క్వింటా సన్నబియ్యంతోపాటు నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరాటి నర్సింగరావు, కోడెపాక సాయికృష్ణ, మంద రామేశ్వర్‌రావు, లడ్డు, స్వామి, మార్త సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి



శాయంపేట : పేదలకు ఇళ్ల స్థలాలిచ్చి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించాలని కోరుతూ తహసీల్దార్ చల్లమల్ల రాజుకు ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు పరికరాల భూమయ్య ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం భూమయ్య మాట్లాడారు. జీఓ నెంబర్ 58 ప్రకారం పేదలకు ఇంటి స్థలాల పట్టాలివ్వాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్, కూసం బుచ్చయ్య, సుమన్, నారాయణ, కుమారస్వామి, పూర్ణచందర్, మొగిళి, రాజు, ఈశ్వరమ్మ, కోమల, స్వరూప పాల్గొన్నారు.

నాణ్యత పాటించాలి

శాయంపేట : శాయంపేట నుంచి ఆత్మకూర్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ 24 ఫీట్లతో చేపట్టాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కాజీపేట: కాజీపేటలోని విద్యానగర్ కాలనీలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరిగింది. పాఠశాలలో 2001–02లో పదో తరగతి చదివిన విద్యార్థులు సమావేశమై నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. నాటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డేనియల్, రాజు, రాకేష్, భానుచందర్, రజనీకాంత్, నాగరాజు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

హన్మకొండ: ఆర్యవైశ్య పేదల అభ్యున్నతి కోసం ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ఏసీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు వెలగందుల రాజు కోరారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్‌ను ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుండా ప్రభాకర్ గుప్త, చిదుర అభిషేక్, పూర్ణ, చిట్టిమల్ల శ్రీనివాస్, జగదీష్, నాగరాజు పాల్గొన్నారు.

ఆరె కులస్తుల సంక్షేమానికి కృషి

● శివాజీ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి, చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు

నడికూడ : ఆరె కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని తెలంగాణ రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లుతో కలిసి ఎమ్మెల్యే ధర్మారెడ్డి సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. నాగుర్లకు, తనకు మధ్య వివాదాలు లేదన్నారు. పార్టీ బలోపేతానికి, నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కలిసికట్టుగా పని చేస్తామని తెలిపారు. ఆరె కులస్తులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకుని అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని కులాలను, మతాలను ఆదరించిన ఘనత శివాజీకే దక్కుతుందని చెప్పారు. ఆరె కులస్తులకు సీఎం కేసీఆర్ రాజకీయంగా పెద్దపేట వేశారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నలుగురికి కార్పొరేషన్ పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. అనంతరం విగ్రహదాత కొల్లూరి పద్మావతి కండె రావును, స్థలదాత వాంకె అరుణ రాజును, గద్దె నిర్మాణ దాతలైన వాంకె తారాబాయి లక్ష్మయ్య, ఎండిగ సుజాత రాజేశ్వర్‌రావులను సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, ఎంపీపీ మచ్చ అనసూర్య, జెడ్పీటీసీ కొడెపాక సుమలత, సర్పంచ్ ఊర రవీందర్‌రావు, ఎంపీటీసీ అప్పం చేరాలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లోకాటి నగేష్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు పాల్గొన్నారు.

17న సభను విజయవంతం చేయాలి



ధర్మసాగర్ : మాట్లాడుతున్న వాసుదేవరెడ్డి

ధర్మసాగర్ : ఈనెల 17న హనుమకొండలో నిర్వహించనున్న జనచైతన్య యాత్ర సభను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సారంపల్లి వాసుదేవరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో వేల్పుల రవి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 24, 25 తేదీల్లో ధర్మసాగర్, వేలేరు మండలాల్లో నిర్వహించనున్న ప్రచార జాతాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కోశాధికారి బొల్లం సాంబరాజు, నాయకులు పాములపర్తి శ్రీనివాస్, చిలుక రాఘవులు, బాణాల సుధాకర్, శంకర్, రమేష్, లింగయ్య, ప్రభాకర్, ప్రమీల, రాజేశ్వరి, నవరత్న, సమ్మక్క పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఐనవోలు : ఈనెల 17న హనుమకొండలో నిర్వహించనున్న బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను మండల కేంద్రంలోని రైతువేదిక సమీపంలో సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను, మతోన్మాద తీరును ప్రజల్లో ఎండగట్టడానికి ఈనెల 17 నుంచి 28 వరకు తలపెట్టిన 'జనచైతన్య యాత్ర' బస్సు జాతా ఈనెల 17న హనుమకొండకు రానున్న క్రమంలో సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి పర్వతాలు, నాయకులు గుండెకారి మహేందర్, కొంకణాల నారాయణరెడ్డి, నాగరాజు, సలీం, ఆనందం, కుమారస్వామి, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి



మాట్లాడుతున్న సీఎస్డీ రాణి అపరంజిని

ఎల్కతుర్తి: ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు అరగంట ముందే చేరుకోవాలని సీఎస్డీ రాణి అపరంజిని, డీఓజే చేరాలు, ఏసీఎస్ శ్రీకాంత్ సూచించారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు గ్రామంలోని ఏకేవీఆర్ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన పరీక్షా కేంద్రం సమావేశంలో వారు పాల్గొని ఇన్విజిలేటర్లకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈనెల 15 నుంచి 29 వరకు పరీక్షలు జరగనున్న క్రమంలో విద్యార్థులు ఉదయం 8:30 వరకల్లా పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని స్పష్టం చేశారు. సమావేశంలో ఎగ్జామ్ బ్రాంచ్ ఇన్‌చార్జ్ అయిలయ్య, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే స్వచ్ఛభారత్ సక్సెస్



మాట్లాడుతున్న గజ్జెల శ్రీరాములు

ఐనవోలు : సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మహిళా సంఘాల సభ్యులు అవగాహన కలిగి ఉంటేనే గ్రామస్థాయి నుంచి స్వచ్ఛభారత్ సక్సెస్ అవుతుందని జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు స్పష్టం చేశారు. స్థానిక రైతువేదిక భవనంలో స్వచ్ఛభారత్ మిషన్, గ్రామీణ డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో తలపెట్టిన మూడ్రోజుల శిక్షణా శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. పరిసరాల శుభ్రత, మరుగుదొడ్ల వాడకం, తదితరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం రాజ్‌కుమార్, ఎంపీఓ రఘుపతిరెడ్డి, ఏపీఓ నక్క కుమారస్వామి, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'వర్గీకరణ' అమలులో బీజేపీ మోసం



నినాదాలు చేస్తున్న నాయకులు

ఐనవోలు : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామన్న హామీని అమలు చేయకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాదిగ, మాదిగ ఉపకులాల ను మోసగించిందని ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొక్కల నారాయణ అన్నారు. స్థానిక ఎస్సీ ఫంక్షన్ హాల్‌లో బరిగెల వెంకటస్వామి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సమావేశానికి ముఖ్యఅతిథిగా నారాయణ హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నమ్మించి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడచినా పార్లమెంటులో బిలుల్ల పెట్టకుండా మోసపూరితంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లోనూ బీజేపీ నాయకులకు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈనెల 28న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కట్కూరి రమేష్, ఎలేందర్, యాకయ్య, సుధాకర్, ఇసాక్, రఘు, చంద్రయ్య, కుమార్ పాల్గొన్నారు.

'ఫార్మసీ'లో విస్తృత పరిశోధనలు జరగాలి



జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న అతిథులు



సదస్సుకు హాజరైన విద్యార్థులు

● ఐపీఏ జాతీయ అధ్యక్షుడు టీ.వీ.నారాయణ

దామెర: ఫార్మసీ రంగంలో విస్తృత పరిశోధనలు జరగాలని ఇండియన్ ఫార్మస్యూటికల్స్ అసోసియేషన్ (ఐపీఏ) జాతీయ అధ్యక్షుడు టీవీ.నారాయణ అన్నారు. మండలంలోని ఓగ్లాపూర్ సమీపంలోని కేర్ ఫార్మసీ కళాశాలలో 'బయో అనలిటికల్ మెథడ్ డెవలప్‌మెంట్ అండ్ చాలెంజెస్ ఇన్ డ్రగ్ డిస్కవరీ' అనే అంశంపై సోమవారం నిర్వహించిన ఒక రోజు జాతీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాలానికి అనుగుణంగా విజృంభిస్తున్న వ్యాధుల నిర్మూలన కోసం విద్యార్థుల పరిశోధనలు ఉండేలా ముందుకు సాగాలని సూచించారు. కామన్వెల్త్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రావు వడ్లమూడి మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో మంచి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. కేర్ ఫార్మసీ కళాశాల కళాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ డాక్టర్ డి. సుధీర్‌కుమార్ మాట్లాడుతూ కరోనా కష్టకాలం నుంచి బయటపడే విధంగా వ్యాక్సిన్ తయారుచేసి, ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసేవిధంగా చేసిన ఘనత ఫార్మసీ రంగానిదేనని వెల్లడించారు. సదస్సులో జెనరా ఫార్మా కంపెనీ సీఈఓ డాక్టర్ శ్రీనివాస్ ఆరుట్ల, సాయి లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ శర్మ, ఐపీఏ జిల్లా అధ్యక్షుడు టి.వెంకటేశ్వర్‌రావు, సదస్సు కన్వీనర్ ఎన్.రఘునందన్, కేయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ జి.సమ్మయ్య, ఐపీఏ మెంబర్ వి.ప్రభాకర్‌రెడ్డి, సీహెచ్.జయపాల్ రెడ్డి, డాక్టర్ రామ్‌దాస్, ఎం.వెంకటరమణ ప్రసంగించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫార్మ రంగంలో సేవలందిస్తున్న మహిళా అధ్యాపకులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత, ప్రముఖ కవి, గాయకుడు మిట్టపల్లి సురేందర్ పాడిన పాటలు సభికులను ఆకట్టుకున్నాయి. పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. సదస్సులో సుమారు 2 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పొదుపుతోనే ఆర్థికాభివృద్ధి



శాయంపేట : ఆదాయం నుంచి కొంత పొదుపు చేసుకుంటేనే ఆర్థికాభివృద్ధి సాధించగలమని బాపూజీ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ తెలిపారు. మండలంలోని వసంతపూర్‌లో ఆ సంఘం 18వ వార్షిక మహాసభ సోమవారం నిర్వహించగా 2022 సంవత్సర నివేదికను చదివి వినిపించారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉస్మాన్, ఉపాధ్యక్షుడుగా మోకిడే బాబురావు, పాలకవర్గ సభ్యులుగా కన్నోజు విజయరావు, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, దేవనాడి మల్లాజీ, ఇటుకాల పాపారావు, తిప్పారపు రామయ్య, ముక్కెర ప్రేమ్‌సాగర్, బెజ్జంకి లింగమూర్తి, తౌటి రాజేశ్వర్, మోకిడే అమరేందర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీడీఎఫ్ ప్రతినిధి సుమలత, నేరేడుపల్లి, ప్రగతిసింగారం, దేశాయిపల్లి గ్రామ సంఘాల అధ్యక్షులు కడినండి సత్యనారాయణ, పెద్దిరెడ్డి మహేందర్‌రెడ్డి, కందికొండ రవీందర్, సమితి గణకులు పోలోజు రమణాచారి, నూటంకి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయండి

కమలాపూర్ : ఈనెల 14న వరంగల్‌లోని ఎన్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగుల ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్82 రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడెపాక రవీందర్ కోరారు. మండల కేంద్రంలో విలేకరులతో ఆయన సోమవారం మాట్లాడారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు, ఆర్టిజన్లకు పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని, ఇతర న్యాయమైన 29 డిమాండ్లను పరిష్కరించాలని పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని చెప్పారు. ఒకే సంస్థలో పని చేస్తున్నా ఆర్టిజన్ ఉద్యోగులపై వివక్ష చూపుతూ 23 వేల 600 మంది ఉద్యోగుల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పలుమార్లు ఉద్యమించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లగా 2017 జూలై 29న ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తున్నట్లు అసెంబ్లీ సాక్షిగా ఉత్తర్వులు జారీ చేసినా ఇప్పటివరకు అమలు చేయలేదని వాపోయారు. రెగ్యులర్ ఉద్యోగుల తరహాలో ఆర్టిజన్ ఉద్యోగులకు సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోబిన్ అహ్మద్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి రాజేష్, డివిజన్ అధ్యక్షుడు అపరాధి భాస్కర్, డివిజన్ కార్యదర్శి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి అనుమతి ఇప్పించండి

కమలాపూర్ : తమ పాత ఇంటి స్థానంలో కొత్తగా ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతి ఇప్పించాలని కోరుతూ మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన జక్కు సతీష్, జక్కు పున్నం జిల్లా కలెక్టర్‌ను హనుమకొండలోని కలెక్టరేట్‌లో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులకు వారు వివరాలు వెల్లడించారు. 1988లో తమ తండ్రి సదయ్య 4 గుంటల స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లు నిర్మించగా 2008లో సోదరులైన తమ పేరిట రిజిస్టర్ చేయించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇల్లు శిథిలావస్థకు చేరుకోగా కొత్తగా ఇల్లు కట్టుకునేందుకు గతేడాది ఏప్రిల్‌లో దరఖాస్తు చేయగా నేటికీ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుమతి ఇవ్వడం లేదని వాపోయారు. ఈ విషయాన్ని ఎంపీఓ, ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని చెప్పారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు వివరించారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్

విద్యారణ్యపురి: విద్యార్థి దశలోనే లక్ష్యం నిర్దేశించుకుని కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరుకోవచ్చని కీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ), ప్రవాస భారతీయురాలు డాక్టర్ దూదిపాల జ్యోతిరెడ్డి ఉద్బోధించారు. హనుమకొండ నక్కలగుట్టలోని వివేకానంద పాఠశాలలో విద్యార్థులతో సోమవారం నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని, చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. సమాజంలో ప్రస్తుతం విద్యార్థులపై సెల్‌ఫోన్, టీవీల దుష్ప్రభావం ఉంటోందని ఆందోళన వెలిబుచ్చారు. వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఏపీజే కలాం లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సమావేశంలో వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పాక వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పద్మ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి

● వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



బోనంతో వస్తున్న ఎమ్మెల్యే రమేష్, మహిళలు

ఐనవోలు : ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలో గౌడ కులస్తులు కొత్తగా నిర్మించిన కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో సోమవారం 5వ వార్షికోత్సవాలను నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బోనం సమర్పించి మాట్లాడారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని తెలిపారు. మహిళలు భక్తి శ్రద్ధలతో బోనం సమర్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనాదిగా వస్తున్న ఆచారాలను, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి, నాయకులు మునిగాల సంపత్, బొల్లెపెల్లి మధు, తండా వెంకన్న, బొల్లెపెల్లి పరమేష్, డబ్బా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



ఎల్కతుర్తి : ముల్కనూరులో కేక్ తినిపిస్తున్న నాయకులు

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయగా జాగృతి రాష్ట్ర నాయకుడు మూల రాము గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో జాగృతి మండల అధ్యక్షుడు బేర యాదగిరి, నాయకులు గోపాల్‌రెడ్డి, పద్మ, అనురాధ, కరుణశ్రీ, లక్ష్మీ, సంధ్యారాణి, కావేరి తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : తెలంగాణ జాగృతి మండల అధ్యక్షుడు గొడిశాల విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో ఎంపీపీ మేకల స్వప్న కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, రాష్ట్ర నాయకుడు మూల రాము, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జగం రాజు, గొడిశాల వినయ్‌గౌడ్, చిట్టిగౌడ్, అంచనగిరి స్వామి, ఉట్కూరి రాజ్‌కుమార్, శివకృష్ణ, అనిల్, సాయి, కృష్ణ, సాంబరాజు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలో తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి సాయికృష్ణ, హెచ్‌ఎం చంద్రకళ, జాగృతి యూత్ జిల్లా నాయకులు నూనెటి కుమారస్వామి, రాపర్తి నవీన్, మంద నరేష్, తిరుపతి, రాహుల్, ప్రసాద్‌రెడ్డి, దినేష్, నాగరాజు, రాజేష్, సతీష్, మనోజ్, రాజేందర్, వెంకటేష్, రవి, తిరుపతి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి



కమలాపూర్ : పరీక్ష చేయించుకుంటున్న సర్పంచ్



దామెర : శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శంకర్

కమలాపూర్ : అంధత్వ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ కంటి వెలుగు శిబిరాలను వినియోగించుకోవాలని ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్ కోరారు. మండలంలోని ఉప్పల్ గ్రామంలోని బాలికల హైస్కూల్‌లో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె సోమవారం ప్రారంభించి మాట్లాడారు. కంటి పరీక్ష చేయించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి మందులతోపాటు రీడింగ్, ప్రిస్క్రిప్షన్ గ్లాసులు అందజేస్తున్నట్టు తెలిపారు. అనంతరం సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ రావు కంటి పరీక్ష చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రబెల్లి సంపత్‌రావు, వైద్యాధికారులు డాక్టర్ హర్షిణీ ప్రియ, డాక్టర్ రేణుక, క్యాంప్ కోఆర్డినేటర్ కనకలక్ష్మీ, ఆప్టోమెట్రిస్ట్ హరికృష్ణ, డీఈఓలు ప్రభాకర్, దేవరావు, ఏఎన్‌ఎంలు యూనిస్ మేరీ, దేవేంద్ర, సరస్వతి పాల్గొన్నారు.

శిబిరాలతో కంటి సమస్యల పరిష్కారం

దామెర : కంటి వెలుగు శిబిరాల ద్వారా నేత్ర సమస్యలు పరిష్కారమౌతాయని ఎంపీపీ కాగితాల శంకర్ తెలిపారు. మండంలోని ల్యాదెళ్లలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి పరీక్ష చేయించుకుని కళ్లద్దాలు పొందాలన్నారు. అవసరమైతే శస్త్రచికిత్స చేయించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీఓ ఎం.వెంకటేశ్వర్‌రావు, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, దళితబంధు చైర్మన్ గరిగె కృష్ణమూర్తి, సర్పంచ్ కుక్క శ్రావణ్య అనిల్, నాయకుడు పున్నం సంపత్ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న రాగుల రమేష్

ఎల్కతుర్తి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కోరారు. మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రమేష్ చారి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల ఉమ్మడి సదస్సుకు ముఖ్యతిథిగా రాగుల రమేష్ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా పెట్టుబడిదారులకు అనుకూలంగా సవరించి కార్మికుల కనీస వేతనాన్ని రూ.173గా ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు, పెన్షన్ రూ.10 వేలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు మాట్లాడుతూ కేంద్రం ఏటా బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ ఈజీఎస్‌ను నిర్వీర్యం చేస్తోందన్నారు. సదస్సులో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్, నాయకులు అంబాల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్ ఆత్మహత్యపై నిరసన

వరంగల్ రూరల్: ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబపోషణ భారమై కామారెడ్డి భీభీపేట గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ కొంగరి బాబు జీపీ కార్యాలయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం (బీఆర్ఎస్-కేవీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వరంగల్ కలెక్టరేట్ ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి పలువురు నాయకులు సోమవారం నిరసన తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీవత్స కోటకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కంజర్ల భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను శ్రీనివాస్, కాసు యాకయ్య, ఎండీ.యాకుబ్ పాషా, వల్లాల అంకూస్, రాజయ్య, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

వరంగల్ రూరల్: డాక్టర్ ప్రీతి మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేయించాలని లంబాడీ పోరాట సమితి, నంగారభేరి వరంగల్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. వరంగల్ కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ జాటోతు కిషన్‌నాయక్ మాట్లాడారు. జ్యూడీషియల్ విచారణకు ఆదేశించకపోతే 18న చలో కేఎంసీని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు జవహర్‌లాల్, బానోతు సునీల్ నాయక్, శ్రీను నాయక్, రజనీబాయ్, రుక్మిణి, ఈరియా నాయక్, శ్రవణ్ నాయక్ పాల్గొన్నారు.